*గౌరవనీయులైన న్యాయమూర్తి శ్రీ ఎల్. నరసింహా రెడ్డి*

*మరియు*

*గౌరవనీయులైన న్యాయమూర్తి శ్రీ చల్లా కోదండరామ్*

**రిట్ అప్పీలు సంఖ్యలు:1881& 2096/2005**

**ఉమ్మడి తీర్పు :(గౌరవనీయ** న్యాయమూర్తి *శ్రీ. ఎల్.నరసింహ రెడ్డి గారిచే వెలువరించబడెను )*

ఈ రెండు రిట్ అప్పీల్స్ డబ్ల్యు .పి.సంఖ్య.8119/1993 సంబంధముగా దాఖలు చేయబడినవి .రిట్ పిటిషన్ లో అప్పీలుదారుడు 4వ ప్రతివాదిగా ఉన్నాడు . తేది. 06-02-2004 నాడు ఏకసభ్య ధర్మాసనము వారు రిట్ పిటిషన్ ను అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేసిరి .దానితో అప్పీలుదారు రివ్యూ డబ్ల్యు.పి.ఎం.పి.సంఖ్య. 22216/2004 దాఖలు చేసెను .తేది.27-08-2004 నాడు అట్టి డబ్ల్యు.పి.ఎమ్.పి.ని కొట్టివేసిరి.రిట్ అప్పీలు సంఖ్య.2096/2005ను డబ్ల్యు.పి.లో ఇచ్చిన ఉత్తర్వుకు వ్యతిరేకముగా దాఖలు చేయగా , రెండవ రిట్ అప్పీలును రివ్యూ డబ్ల్యు . పి.ఎమ్.పి. సంఖ్య. 22216 / 2004 లో ఇచ్చిన ఉత్తర్వుకు వ్యతిరేకముగా దాఖలు చేసెను.

అప్పీలుదారు తరపు న్యాయవాది మరియు , ప్రతివాదుల తరపున న్యాయవాది యొక్క వాదనలు విన్నాము.

రిట్ పిటిషన్ లోని విషయమేమనగా , అప్పీలు దారునికి , మొదటి ప్రతివాదికి మధ్య గల సినియారిటీకి సంబంధించినది .వారివురు కూడా ఒకే విద్యాసంస్థ ద్వారాఉద్యోగము పొందిరి . అట్టి విద్యాసంస్థ అనేక సంఘములను స్థాపించినదిఉమ్మడి సీనియారిటీ జాబితాను మొత్తము సంస్థలలో , ఒకే కార్య నిర్వహకుని అధీనములో పనిచేయు ఉద్యోగలందరికి కలిపి తయారు చేయవలెనని , అప్పీలుదారుడు పట్టుబట్టగా , నాల్గవ ప్రతివాది , అనగా మొత్తము సంస్థలలో ఒకటియు , మరియు, వేరైన అస్థిత్వము కలిగినదనియు , కావున అట్టి సంస్థ స్వంతముగా సీనియారిటీ జాబితాను తయారు చేయవలెనని మొదటి ప్రతివాది వాదించెను .సీనియారిటీ జాబితా వేరుగా తయారు చేయాలని స్థిర పర్చనచో, సంస్థలోని ప్రధానోపాధ్యాయుని నియామకముపై దాని ప్రభావము పడును .ఇప్పుడు ఈ వాదనలను సవిస్తరముగా చూడాల్సిన అవసరము మాకు లేదు .ఇందు మూలముగా, అప్పీలుదారుడు మరియు మొదటి ప్రతివాది ఉద్యోగ విరమణ పొందిరి.

అందువల్ల, రిట్ అప్పీల్స్ అవాస్తవమని కొట్టివేయబడతాయి .ఖర్చులకు సంబంధించి ఎటువంటి ఉత్తర్వులేదు.

రిట్ అప్పీల్ లో దాఖలు చేసిన ఇతర పిటిషన్ లు పరిష్కరించబడతాయి.

_ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _

*ఎల్.నరసింహ రెడ్డి న్యాయమూర్తి*

_ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _

**చల్లా కోదండ రామ్ న్యాయమూర్తి**

తేదీ.08.08.2014